వస్తు సేవల పన్ను - పరిచయము

GST Fundamentals

III B.Com V - Sem

Dr. K. Srinivasa Rao, Ph.D.

Lecturer in Commerce

పన్నులు (Taxes)

- పన్ను అనే పదం లాటిన్ భాషలోని "టాక్సేర్" అనే పదం నుండి వచ్చింది దీని అర్థం అంచనా లేదా విలువ.

- పన్ను అనేది ఆర్థిక వ్యవస్థలో భాగం.

- ఈ పన్నులు ఒక వ్యక్తికి లేదా సంస్థలపై వారు నివసించే ప్రభుత్వం రాజ్యాంగ పరంగా విధిస్తుంది .

- భారతదేశంలో కొన్ని పన్నులు కేంద్ర ప్రభుత్వం విధిస్తే మరికొన్ని రాష్ట్ర ప్రభుత్వం విధిస్తుంది.

పన్నులు (Taxes)

- ఈ పన్నులు వస్తు వినియోగము పై, సంపదపై, ఆదాయము పై ప్రత్యక్షముగా లేదా పరోక్షముగా విధించబడుతుంది

- పన్ను విధింపు యొక్క ప్రధాన ఉద్దేశము ఆ దేశములోని ప్రజల యొక్క సంక్షేమము చూడటం

- దేశీయ వ్యాపారములకు రక్షణ కల్పించుట మరియు సంపద పునః పంపిణీ మరియు గుత్తాదిపత్య ధోరణులు నిరోధించుట .

పన్నులు –రకాలు

- సుంకము: (Duty): ఉత్పత్తి అయిన వస్తువులు, ఎగుమతి దిగుమతులు
- సెస్:(Cess) : నిర్దిష్టమైన ఉద్దేశ్యంతో విధించే పన్ను. (విద్యా సెస్సు)
- సర్ చార్జి : (Surcharge): పన్నుపై పన్ను
- ప్రవేశ పన్ను (Octroi): పురపాలికలు లోపలికి అనుమతించే పన్ను
- గమ్యస్తాన పన్ను (Terminal Tax): బయటి ప్రదేశములకు తీసుకు వెళ్ళేటప్పుడు చెల్లించే పన్ను
- టోల్ పన్ను (Tol Tax): ప్రయాణ మార్గములో వాహనాలపై విధించే పన్ను

పన్నులలో విధానాలు

ప్రత్యక్ష పన్నులు

- వ్యక్తులు, సంస్థలపై నేరుగా విధించే పన్నులని ప్రత్యక్ష పన్నులని అంటారు. పన్ను ఏ వ్యక్తిపై విధించ బడినదో ఆ వ్యక్తే దాని భారమును వహించిన చో దానిని ప్రత్యక్ష పన్ను అంటారు.

ఆదాయపు పన్ను (Income Tax)
వృత్తి పన్ను (Professional Tax)
సంపద పన్ను (Wealth Tax)
బహుమానపు పన్ను (Gift Tax)

- **పరోక్ష పన్నులు:**
పన్ను చెల్లించాల్సిన వారి వద్ద నుండి కాకుండా మూడోపక్షం నుండి వసూలు చేస్తే వాటిని పరోక్ష పన్నులు అంటారు.

అమ్మకపు పన్ను (Sales Tax)
ఎక్సైజ్ సుంఖము (Excise Duty)
కస్టమ్స్ సుంఖము (Customs Duty)
కార్పొరేషన్ పన్ను (Corporate Tax)
వినోదపు పన్ను (Entertainment Tax)
సర్వీసు పన్ను (Service Tax)

వస్తు, సేవల పన్ను

- వస్తు, సేవల పన్ను (GST) అన్నది భారతదేశంలో అనేక విడివిడి పన్నులను ఒకే పన్నులో విలీనం చేసేలా వచ్చిన పన్నుల వ్యవస్థ.

- 122వ రాజ్యాంగ సవరణ బిల్లుగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన జిఎస్‌టి బిల్లు 2016 ఆగస్టు 8న లోక్‌సభలో, ఆగస్టు 3న రాజ్యసభలో ఆమోదం పొందింది.

- సెప్టెంబరు 8న రాష్ట్రపతి ఆమోదం పొంది 101వ రాజ్యాంగ సవరణ చట్టంగా ఏర్పడింది.

- జిఎస్‌టి మన దేశం లో 2017 జూలై 1 నుండి అమలులోనికి వచ్చింది

- ప్రపంచంలో తొలిసారిగా వస్తు సేవల పన్నును ఫ్రాన్స్ లో 1954 లో ప్రవేశపెట్టడం జరిగింది. ప్రస్తుతం 160 దేశాలు దీనిని అమలు చేస్తున్నాయి. ప్రపంచమంతటా ఇంచుమించు ఒకే GST విధానాన్ని అమలు చేస్తున్నారు.

- 'ఒకే దేశం - ఒకే పన్ను' ప్రాతిపదికన వస్తు సేవల పన్ను రూపకల్పన జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకూ వసూలు చేస్తున్న అనేక రకాల పన్నుల స్థానంలో ఒకే పన్ను అమల్లోకి వస్తోంది.

- జీఎస్‌టీ అమలుతో దేశం అంతటా ఏకరీతి పన్నుల విధానం అమల్లోకి వస్తుంది. అంటే వస్తు తయారీ, విక్రయం, వినిమయం, దిగుమతులు, సేవలకు సంబంధించి కేంద్ర, రాష్ట్రాలతోపాటు స్థానిక మండళ్లు విధించే పరోక్ష పన్నులన్నీ ఒకే గొడుగు కిందికి వస్తాయి. ఒకే వస్తువుపై అనేకసార్లు పన్ను విధించే విధానానికి స్వస్తిపలికి దేశమంతటా ఏకరూప పన్ను అమల్లోకి వచ్చింది .

- జీఎస్టీ చట్టంలో ద్వంద్వ జీఎస్టీ విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది.

- కేంద్ర జీఎస్టీని(CGST) కేంద్ర ప్రభుత్వం,
- రాష్ట్ర జీఎస్టీని(SGST) రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తాయి.
- సమీకృత జీఎస్టీని(IGST) కేంద్ర ప్రభుత్వమే అమలు చేస్తుంది.

- ఒక వస్తువు లేదా సేవ అందించే ప్రదేశం, దాని వినియోగదారుడి ప్రదేశం ఒకే రాష్ట్రంలో ఉంటే దానిపై జీఎస్టీ (CGST & SGST) వర్తిస్తుంది.

- **GST మండలి**

- వస్తు సేవల పన్ను చట్టంలోనే దాని పరిపాలనకు వస్తు సేవల పన్ను మండలి అనే ఒక స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి కేంద్ర ఆర్థిక మంత్రి మండలి చైర్మన్ గా ఉంటారు. కేంద్ర రెవిన్యూ సహాయమంత్రి, రాష్ట్రాల ఆర్థిక/పన్నుల శాఖ మంత్రులతో GST మండలి ఏర్పాటవుతుంది. **GST** అంశాలపై మండలి సిఫారసులు చేస్తుంది.

- జీఎస్‌టీ కౌన్సిల్ ఐదు రకాలైన పన్ను శ్లాబులను ఆమోదించింది. దీని ప్రకారం 0, 5, 12, 18, 28 శాతం పన్ను రేట్లు అమలు కాబోతున్నాయి.

- ప్రస్తుతానికి మద్యం, పెట్రోలియం ఉత్పత్తులు (ముడి చమురు, పెట్రోలు, డీజిల్, సహజ వాయువు, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్- ఏటీఎఫ్), పొగాకు ఉత్పత్తులు,విద్యుత్తులను జీఎస్‌టీ పరిధిలోకి తీసుకురాలేదు. వీటిని ఎప్పుడు తీసుకురావాలనే అంశంపై జీఎస్‌టీ కౌన్సిల్ భవిష్యత్తులో నిర్ణయం తీసుకోవచ్చు

- **జీఎస్టీ తీసుకురావడానికి ఉద్దేశం..**

- అన్ని రకాల డైరెక్ట్, ఇన్ డైరెక్ట్(ప్రత్యక్ష, పరోక్ష పన్నుల) ట్యాక్స్ లను కలిపేందుకు
- కేంద్రం, రాష్ట్రం వేరే వేరుగా కాకుండా ఒకటే ట్యాక్స్ వసూల్ చెయ్యడానికి
- ట్యాక్స్-జిడిపి శాతాన్ని పెంచడం(పన్నుల స్థాయిని జిడిపికి తగ్గట్టుగా పెంచడానికి)
- ట్యాక్స్ ఎగ్గొట్టడం,అవినీతిని దూరం చెయ్యడానికి

వస్తు సేవల పన్ను చట్టం, 2017 ధ్యేయాలు:

బహుళ పన్నుల తగ్గింపు, ద్వంద్వ పన్ను, పన్ను మీద పన్నులను తీసివేయడం
జాతీయ మార్కెట్
వస్తు సేవల వ్యయంలో తగ్గుదల
ఇన్ పుట్ పన్ను క్రెడిట్ మెకానిజం
సులభమైన పన్ను పద్ధతి
పన్ను పద్ధతిలో పారదర్శకత

Thank You